జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 17 | సెప్టెంబర్ | 2025 ♦ పేజీలు : 4

## ఎస్ ఎస్ సి , ఇంటర్మీడియట్ (టాస్) పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక సెప్టెంబర్ 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించేఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ (టాస్) పబ్లిక్ పరీక్షల సందర్భంగా నగరంలోని రిక్క బజార్ హై స్కూల్,గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ ఎస్ యాక్ట్ – 2023 అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు,ర్యాలీలకు, మైకులు,దర్నలు నిర్వహించరాదని పెర్కొన్నారు. .





## కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్

# ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో

మిగతా 2 లో...

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి
- జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ–పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన

మిగతా 2 లో...

- నాడు రాజరికం..
- నేడు పేదరికం ఒకప్పుడు రాజ్యాధిపతులు..!
- ఇప్పుడు రాజ్యాధికారానికి ఆమడ దూరం...!
- రాష్ట్రంలో ముదిరాజుల జనాభా 35 లక్షల పైనే..!
- కానీ, అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్య నామ మాత్రమే..!
- జనాభా నిష్పత్తి ప్రకారం ముదిరాజులకు దక్కాల్సిన
- కనీస శాసనసభ స్థానాల సంఖ్య 12..!
- దక్కుతున్నవి మాత్రం ఒకటి లేదా రెండు సీట్లే...!
- ముదిరాజ్లకు ధోకా చేసిన ప్రధాన పార్టీలు..!
- కొత్త బీసీ పార్టీలపైనే ముదిరాజుల ఆశలు..!
- బీసీలలో అత్యధిక జనాభా ముదిరాజులదే.

2 లో..

## జనాభాలో అత్యధికం

# ప్రాతినిధ్యంలో అత్యల్పం

తెలంగాణలోని అనేక నియోజకవర్గాల్లో ముదిరాజులది అప్పర్ హ్యాండ్. ఒకప్పుడు ముత్తరాసీలు రాజులుగా రారా జులుగా. సామంతరాజులుగా వెలుగొందారు.కానీ, ఇప్పుడు స్వరాష్ట్రంలో వారి పరిస్థితి పరిస్థితి అత్యంత దుర్భరంగా సాగుతోంది. రాష్ట్ర జనాభాలో 10-15 శాతమున్న ముత్తరాసీలు... రాజ్యాధికారంలో మాత్రం వారికి సముచిత ప్రాధాన్యం దక్కకపోవడం శోచనీయం. తెలంగాణలోని అనేక అసెంబ్లీ నెగ్మెంట్లలో ముదిరాజులు అధిక సంఖ్యలో ఉన్నారు.అనేక నియోజకవర్గాల్లో 50 వేల నుంచి లక్ష వరకు వీరి జనాభానే.జనాభా దామాషా,ప్రకారం చూసుకుంటే మొత్తం రాష్ట్ర శాసన సభలో ముదిరాజు ఎమ్మెల్యేలు 12-15 వరకు ఉండాలి.కానీ,చట్ట సభల్లో వీరి ప్రాధాన్యం కేవలం ఒక్కరు లేదా ఇద్దరికే పరిమితమవుతోంది.



నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి...)

చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు హెవీ వాటర్ ప్లాంట్ ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని,దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డెన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల,ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని కలిసిన రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పా టు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన మంత్రి తుమ్మల.ఈ అంశంపై త్వరలోనే సమావేశం అవుదామని తెలిపిన కేంద్ర మంత్రి కుమార స్వామి.

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు.డిగ్రీ కళాశాల,ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు.జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయి నాథ్,ఆర్టీవో వెంకటరమణ,జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె.గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిగూడెం గ్రామంలో పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు షూ పంపిణీ

**నేలకొండపల్లి. సెప్టెంబర్. 16.( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో పీఎస్ఆర్ ట్రాస్టు ద్వారా కోనాయిగూడం గ్రామంలో ప్రభుత్వ విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాస్ రావు మాట్లాడారు.....మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పాలేరు నియోజకవర్గ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతిగా నిలుస్తున్నారని తెలిపారు. పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని గత ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తూ పేద ప్రజలకు సంక్షేమం కోసం పని చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కుమ్మరి నాగమణి మాజీ సర్పంచ్ తురక పాపయ్య మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనాభాలో అత్యధికం... ప్రాతినిధ్యంలో అత్యల్పం


**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణలోని అనేక నియోజకవర్గాల్లో ముదిరాజులది అప్పర్ హ్యాండ్.ఒకప్పుడు ముత్తరాసీలు రాజులుగా రారా జులుగా. సామంతరాజులుగా వెలుగొందారు.కానీ, ఇప్పుడు స్వరాష్ట్రంలో వారి పరిస్థితి పరిస్థితి అత్యంత దుర్భరంగా సాగుతోంది. రాష్ట్ర జనాభాలో 10-15 శాతమున్న ముత్తరాసీలు... రాజ్యాధికారంలో మాత్రం వారికి సముచిత ప్రాధాన్యం దక్కకపోవడం శోచనీయం. తెలంగాణలోని అనేక అసెంబ్లీ నెగ్మెంట్లలో ముదిరాజులు అధిక సంఖ్యలో ఉన్నారు.అనేక నియోజకవర్గాల్లో 50 వేల నుంచి లక్ష వరకు వీరి జనాభానే.జనాభా దామాషా,ప్రకారం చూసుకుంటే మొత్తం రాష్ట్ర శాసన సభలో ముదిరాజు ఎమ్మెల్యేలు 12-15 వరకు ఉండాలి.కానీ,చట్ట సభల్లో వీరి ప్రాధాన్యం కేవలం ఒక్కరు లేదా ఇద్దరికే పరిమితమవుతోంది. ఫలితంగా రాష్ట్ర జనాభాలో ముత్తరాసీలు అత్యధిక ఓటర్లుగా ఉన్నప్పటికీ... రాజ్యాధికారం,ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో మాత్రం ఈ కమ్యూనిటీ పాత్ర తక్కువే. ప్రస్తుతం ఎవరు అవునన్న. కాదన్న.రాష్ట్రంలో రెడ్ల పాలన నడుస్తోంది.అయితే ముత్రాసల జనాభాతో పోల్చినప్పుడు తెలంగాణలో రెడ్ల పాపులేషన్ సగం కూడా ఉండదనేది అంచనా.అయితే ముత్తరాసీల కన్న తక్కువ జనాభా కల్గిన.

> ››› **జనాభాలో అత్యధికం ప్రాతినిధ్యంలో అత్యల్పం**

రెడ్లు రాష్ట్ర మంత్రి వర్గం, నామినేటెడ్ పదవుల్లో తిష్టవేయగా.ముదిరాజులకు,మాత్రంప్రభుత్వ, పరిపాలన పరమైన అంశాల్లో భాగస్వామ్యం లేకపోవ డ ం, బాధాక ర ం. తెల ంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో ముదిరాజుల త్యాగాలు,మరవలేనివి.తొలిమలి దశ ఉద్యమాల్లో కలిపి ముదిరాజులు 81 మంది వరకు అమరులై ఉంటారనేది ఒక అంచనా. ప్రతీ పోరాటంలో ముదిరాజుల పాత్ర మరవలేనిది.కానీ, ఇప్పటి వరకు ఉమ్మడి ఏపీ, తెలంగాణలో 16సార్లు శాసనసభకు ఎన్నికలు జరిగితే 15నియోజకవర్గాల నుంచి కేవలం,18 మంది ముదిరాజ్ అభ్యర్థులు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడం అత్యంత శోచనీయం.వాస్తవానికి ముదిరాజుల జనాభా దామాషా ప్రకారం,ప్రతీ టర్మ్ అసెంబ్లీకి కనీసం 8 నుంచి 10 మంది వెళ్లాల్సింది.ఈ లెక్కన ఇప్పటి వరకు 194 మంది వరకు ముత్తరాసీ బిడ్డలు శాసన సభ్యులు అవ్వాల్సింది. కానీ,తెలంగాణలోని అగ్రవర్ణాల ఆధిపత్యం ముందు ముత్తరాసీలు రాజకీయంగా అంతగా రాణించలేని పరిస్థితులు నెలకొన్నాయి.ముత్తరాసీల జనాభా రాష్ట్రంలో 35 లక్షలపైగానే ఉన్నప్పటికీ. రాజ్యాధికారంలో మాత్రం సరియగు స్థానం లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంతేకాక చాన్నాళ్ల పాటు ముదిరాజులకు సరైన కుల వృత్తే లేకపోవడం వల్ల వారు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.కానీ, ఇప్పుడిప్పుడే ముదిరాజులు సహకార సంఘాల్లో అధిక సంఖ్యలో సభ్యులుగా చేరుతున్నారు. తద్వారా క్రమంగా ఆర్థిక పరిపుష్టిని సాధించి రాజకీయంగా కూడా బలీయమైన శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇక ఇన్నాళ్లు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ముత్తరాసీలను ఓటర్లుగానే చూశాయి.అన్ని పార్టీలు ఈ వర్గాన్ని పొలిటికల్గా వాడుకొని వదిలేశాయి. అందువల్లే ముత్తరాసీలకు ఆయా పార్టీలపై,నమ్మకం పూర్తిగా సన్నగిల్లింది.ఆ పార్టీలు కేవలం అగ్రవర్ణాల కబంధ హస్తాల్లో చిక్కు కున్నాయనే భావనకు ముదిరాజులొచ్చే శారు.ఈ నేపథ్యంలోనే ముదిరాజులను ఆదరించే. అక్కున చేర్చుకునే బీసీ పార్టీల వైపు ముత్తరాసి బిడ్డలు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు.

# మల్లారంలో ఊటవాగుకి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- **కలెక్టర్ కి వినతి అందించిన పూనాటి కృష్ణయ్య**



**తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన రైతు పూనాటి కృష్ణయ్య జిల్లా కలెక్టర్ అనుదీప్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, పంటలు పండించుకునేందుకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు,బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక కోటి 14 లక్షల ఎస్టిమేషన్ పత్రాలను ఆయనకు అందించారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని జిల్లా అధికారుల ద్వారా సర్వే చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు రైతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటూరి భద్రమ్మ మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక బీఆర్ఎస్ జిల్లా నాయకులు,డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మ మృతి పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు.ఆమె మరణంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, ఆ లోటు పూడ్చలేనిదని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ నిర్వహణపై శిక్షణ

- **ఐ సి డి ఎస్ సి డి పి ఓ నిర్మల జ్యోతి.**





**కల్లూరు సెప్టెంబర్16(ప్రజా జ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అధునాతన పద్ధతిలో సేవలు అందించాలని ప్రీ స్కూల్ విద్యా బోధన విధానం పై శిక్షణ నిర్వహిస్తున్నామని సిడిపిఓ నిర్మలా జ్యోతి అన్నారు.కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన పోషణ్ బి పడై భీ శిక్షణ కార్యక్రమంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం పరిధిలోని లబ్ధిదారులకు పారదర్శకంగా సేవలందించే ఆలోచనతో ప్రతినెల లబ్ధిదారులందరినీ ఫేస్ రికాగ్నైజేషన్ ( ముఖ గుర్తింపు ) విధానములో నమోదు చేసుకొని సేవలు అందించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రీ స్కూల్,పోషణ,దివ్యాంగ పిల్లల అభివృద్ధి మైలురాళ్లు తదితర అంశాలపై టీచర్లకు అవగాహన కల్పించాలని ప్రత్యక్షంగా బెంగళూరు, ఆన్లైన్లో శిక్షణ పొందిన సూపర్వైజర్ల తో 3 రోజులు శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రాజెక్టు పరిధిలోని టీచర్లు అందరికీ ఏకకాలంలో శిక్షణ ఇవ్వాలని టేకులపల్లి మోడల్ స్కూల్లో గురువారం వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అంగన్వాడి కేంద్రాల్లో విద్యాబోధన, గర్భిణీలు బాలింతలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా పోషణ అభియాన్, కోఆర్డినేటర్ కొమ్మినేని బాబు, డి పి ఏ శ్రీనివాస్,ఏ సి డి పి ఓ రత్తమ్మ, నవ్య, సూపర్వైజర్లు సంధ్యారాణి,సుజాత,భవాని, సత్యవతి, వెంకటమ్మ, రోజా, అనురాధ,మల్లీశ్వరి, రాజ్యలక్ష్మి , రత్నకుమారి కవితలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ, కోట నారాయణపురం,వెంకటగిరి,గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు సహాయం



**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతుగా సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రంలో భవన్నపాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కు తూ కిందపడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు. నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి ఉద్యోగం సంపాదించి నాలాగా ఇబ్బంది పడుతున్న పేద దివ్యాంగులకు 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు. ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తు ల నిర్వహణ కు పరికరాలు అందజేసిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రకృతి విపత్తుల నిర్వహణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అ ధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఇంటూరి భద్రమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే లు కందాళ, సండ్ర, ఎమ్మెల్సీ తాతామధుసూదన్





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 16ప్రజా జ్యోతి:** ఖమ్మం డి సి సి బిమాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి భద్రమ్మ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి వచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర. వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, ఖమ్మం డిసిసిబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణరావు, ఇంటూరి భద్రమ్మ పార్థవదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కూసుమంచి మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట

- వార్షికోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి.
- సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి:** నేడు ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం. ఏ బేబీ, అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్న నాగేశ్వరరావు హాజరవుతున్నారు కావున, పార్టీ సభ్యులందరూ నేడు సాయంత్రం 3 గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయానికి అధిక సంఖ్యలో చేరుకోవాలని, పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ఉంటుందని పార్టీ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## త్రివేణిలో వరల్డ్ ఓజోన్ డే





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు.అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచ ఓజోన్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న జరుపుకుంటారు.ఓజోన్ పొర క్షీణతకు కారణమయ్యే పదార్థాలను నియంత్రించడానికి 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది. మంగళవారం ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి, దానిని సంరక్షించడానికి ప్రపంచవ్యాప్త ప్రయత్నాలను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది అని తెలియజేశారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి,ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని మరియు కానీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వరరావు సి ఆర్ ఓ మురళీకృష్ణ,వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులతో రెవెన్యూ సేవలు సులభతరం

- విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి
- గ్రామ పాలన అధికారులతో తహసిల్దార్ పులి సాంబశివుడు



**కల్లూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాట నిలబెట్టుకుని గ్రామాలకు పూర్వ వైభవం తెచ్చే ప్రజా పాలనలో భాగంగా కల్లూరు మండలంలో గ్రామ పంచాయతీలు 31, గ్రామ పరిపాలన అధికారులు 16 మంది రిపోర్ట్ చేయాల్సి ఉండగా పదిమంది గ్రామ పాలన అధికారులు సోమవారం కల్లూరు మండల తహసిల్దార్ సమక్షంలో రిపోర్టు చేసి మంగళవారం నూతనంగా విధులు చేపట్టారు టి కృష్ణ, ఎం లక్ష్మణ్, బి నాగవేణి, పి నరసింహారావు, డి మహేశ్వరరావు, సి హెచ్ నాగరాజు, వి నరసింహారావు, సి హెచ్ రాంబాయి, జీ రామకృష్ణ, ఎస్ కే ఖాదర్ బాబు లు కల్లూరు మండలంలో దాదాపు 48 వేల ఎకరాలను క్లస్టర్ల వారీగా గ్రామ పాలన అధికారులు మూడు వేల ఎకరాలకు ఒక గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహించబోతున్నారు. గ్రామ పాలన అధికారుల విధులలో ముఖ్యముగా భూములు సంబంధించిన (సాదా బై నామా ) రెవిన్యూ సేవలు ఎలక్షన్లు సేవలు అయిన ఓటర్ల జాబితాల గ్రామ పాలన అధికారుల సేవలతో రెవెన్యూ పాలన సులభతరం అవుతుంది కల్లూరు మండల తహసిల్దార్ అన్నా రు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్ ఐ ఉమా, ఆర్ ఐ సుజాత ఆఫీస్ అటెండర్ ప్రియాంక పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ ఎక్స్ పోను ఆవిష్కరించిన ఎస్ఐ వెంకటేష్



**తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ హైదరాబాదులో జరిగే ఎక్స్పోకి పోస్టర్ను తల్లాడ ఎస్సై వెంకటేష్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, ఆసిఫ్, గుమ్మా నరేష్, చిట్టెం రామారావు, గురజాల నారాయణరావు, కరుణాకర్ రెడ్డి, కిషోర్, గోపిశెట్టి నరేష్, తల్లాడ మండల ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, తరలించిన కఠిన చర్యలు తప్పవు

- **మైనింగ్,రెవిన్యూ శాఖల అనుమతులు తప్పనిసరి**
- **బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న**



**బోనకల్, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మైనింగ్, రెవిన్యూశాఖల అనుమతుల లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, మట్టి రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు, మండలంలో మైనింగ్ అనుమతి లేకుండా రవాణా చేసినా, సెలవు రోజుల్లో రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తే జేసీబీలు,టిప్పర్లను,ట్రాక్టర్లును సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై గతంలో కేసులు నమోదు చేశామని,అయినా మళ్లీ మట్టి తరలిస్తే కఠిన చచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా సరే అక్రమంగా ఇసుక,మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని, కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఎస్సై వెంకన్న వెల్లడించారు.

## వైభవంగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆవిర్భావ వేడుకలు

- **హాజరైన బిషప్ డేవిడ్ సుదర్శనం..**





**తల్లాడ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆవిర్భావ వేడుకలు మంగళవారం స్థానిక ప్రార్థన మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అద్భుత కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రెసిడెంట్ రెవరెండ్ బిషప్.ఎండి. సుదర్శనం హా జరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల పక్షాన పోరాటం చేయడానికి తెలంగాణ ఏర్పడిన తర్వాత స్థాపింపబడి ప్రభుత్వం ద్వారా గుర్తింపబడిన మొట్టమొదటి క్రైస్తవ యూనియన్ తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ అని తెలుపుతూ ప్రభుత్వం ద్వారా క్రైస్తవుల సంక్షేమం కొరకు రావలసిన పథకాల విషయమై టిసిసి పోరాడుతుందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి రాష్ట్ర క్షేమం కొరకు దేశ క్షేమం కొరకు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జార్జి ముల్లర్, ఆనంద్ రావు, జిల్లా నాయకులు బాబురావు, ప్రవీణ్, కవితమ్మ, మండల నాయకులు ఫ్రాన్సిస్, జాన్ పాల్, రామ్ కుమార్, తిమోతి శౌరి, జోయల్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా దంపతుల ఆధ్వర్యంలో

# విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాలు

- **సత్తుపల్లి నియోజకవర్గం వారీగా ప్రేరణ కార్యక్రమాలు నిర్వహణ**
- **విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికకు ప్రేరణ కార్యక్రమం మంచి మార్గం డాక్టర్ మట్టా దయానంద్**






**కల్లూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డులో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల తొమ్మిది పది తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు ఇన్ స్పైర్ మరియు ఇగ్ నైట్ ప్రేరణ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ ప్రేరణ కార్యక్రమాల ద్వారా యుక్త వయస్సులో విద్యార్థులు చెడు మార్గాల వైపు మళ్ళకుండ విద్యార్థి దశ నుండి విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళిక భాగంగా తమ లక్ష్యాలను ఎన్నుకొని సులభతరంగా వాటిని సాధించడంలో సహాయపడుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తల్లి తండ్రి వేయ ప్రయాసలతో పిల్లలకు మంచి చదువు చెప్పించాలని పిల్లల భవిష్యత్తుకు వారు పడే కష్టాలు గమనించి విద్యార్థులు తమ వంతుగా సమాజంలో నైతిక విలువలతో సామాజిక స్పృహ కలిగి ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరుతో దేశ అభివృద్ధిలో భాగ్యస్వాములు గా పదిమందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెనూ చార్జీలు మెరుగైన వసతులు పెరిగాయి కల్లూరు మండలంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టిందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ ప్రేరణ కార్యక్రమ తరగతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రోత్సాహంతో నిర్వహిస్తున్నందున కల్లూరు మండల విద్యార్థి, విద్యార్థులు తల్లిదండ్రులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎం ఈ ఓ పత్తిపాటి నివేదిత సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ప్రభుత్వ డాక్టర్ నవ్య కాంత్, కల్లూరు స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. హరిత, కాంగ్రెస్ మండల నాయకులు లక్కినేని కృష్ణ, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, పోట్రు అర్జున్ రావు, మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, తురావలి, ఎస్. డి బాజీ దామాల రాజు, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, వేము దినకర్, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది ప్రేరణ కార్యక్రమ బృందం సభ్యులు డి.సుధాకర్ డి.రంజిత్ కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్లూరు ఏఎంసీ భాగం కు దక్కిన అరుదైన గౌరవం




**కల్లూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి :** సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా ఫోరం ఉపాధ్యక్షురాలు గా నియమితులైన కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీడియా సమావేశం లో మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో చేదోడు వాదోడుగా ఉంటూ తనదైన శైలిలో సమస్యల పరిష్కారం చేస్తున్న భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేకంగా గుర్తించి ఇట్టి అవకాశాన్ని కల్పించారని ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆనందాన్ని వ్యక్తపరిచారు భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ఎంపిక పట్ల కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టుల అరెస్టుపై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించిన కల్లూరు మండల జర్నలిస్టులు

- **మద్దతుగా ఐ జే యు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు**



**కల్లూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నిరసనగా కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రాన్ని కల్లూరు మండల ఐజేయు ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కల్లూరు మండలం జర్నలిస్టులు అందించారు. ఖమ్మం జిల్లా ప్రముఖ న్యూస్ ఛానల్ బ్యూరో సాంబశివరావు మరియు కెమెరా మెన్ మైన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసును వెంటనే రద్దు చేయాలని కల్లూరు మండల ఐ జే యు యూనియన్ జర్నలిస్టులు నిరసన తెలిపారు. బావ ప్రకటన స్వేచ్చను హరించే విధంగా ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఖమ్మం జిల్లా టి యు డబ్ల్యూ జె ( ఐజేయూ ) కార్యవర్గ సభ్యులు ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ లు షేక్ మున్నాఫ్, ఉబ్బన బాబురావు ప్రశ్నించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపే బాధ్యత జర్నలిస్టులపై ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగానికి లోబడే ప్రభుత్వాలు పనిచేయాలని ప్రభుత్వాలు తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్ప వార్తలు రిపోర్ట్ చేసే జర్నలిస్టులబిపై అక్రమ కేసులు బనాయించి కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా, సమాజంలో జరుగుతున్న సమస్యలను నిరంతరం వెలుగులో పెట్టే జర్నలిస్టులు పై కక్ష రాజకీయాలతో సాధింపుతో అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ దినపత్రిక జర్నలిస్టులు ఖమ్మం జిల్లా ఎలక్ట్రిషన్ అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, కార్మికుల గౌరవ సలహాదారు వేము రాంబాబు, రాథోడ్ శ్రీనివాస రావు, కోట పుల్లయ్య, జానపాటి రోజ్ వేణు, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, చెవుల నరేష్ తేళ్లూరి సుమన్, చెవుల నరేష్, జర్పుల సురేష్, వెంకటేశ్వర్లు కొత్తపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.